నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 12 జనవరి 2025 | పేజీలు 8

## కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### ఎస్పీ కృష్ణకాంత్ హెచ్చరిక



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ హెచ్చరించారు. ప్రత్యేక బృందాలతో ఆయా ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ పటిష్ట నిఘా ఉంటుందన్నారు. ప్రజలందరూ సంప్రదాయ క్రీడలలో పాల్గొని ఇంటిల్లిపాది సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఆయా పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశా లు ఇచ్చారు. గతంలో పేకాట, కోడి పందాల్లో అరెస్టయిన వ్యక్తులను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటు వద్ద బైండోవరు చేయాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు కానీ.. కోడిపందాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తే డయల్ 112కు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మూగ జీవాలను హింసిస్తే యాక్ట్ 1960 కింద కేసులు నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు.

# బెల్ట్ తీస్తాం..



- రూ.99కే ఏడు బ్రాండ్ల నాణ్యమైన మద్యం
- నెల్లూరులో రూ.కోటితో పెద్ద మాల్ ఏర్పాటు
- బెల్టు నడిపితే తాట తీస్తాం
- ఇప్పటికే 402 బెల్ట్ షాపులు సీజ్ చేశాం
- 'సూర్య' ప్రతినిధితో ఎక్సైజ్ సూపరెండెంట్ ఏ.శ్రీనివాసులు నాయుడు

ప్రత్యేకం

**కొత్త ప్రభుత్వంపై మందుబాబులు కోటి ఆశలు పెట్టుకొన్నారు. గత ప్రభుత్వంలో విపరీతమైన రేట్లతో విసిగిన మందు బాబులకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం మద్యం ధరలు తగ్గిస్తామని చెప్పడంతో కొంత ఊరటనిచ్చింది. మద్యం ధరలు తగ్గించడంతో పాటు, నాణ్యమైన మద్యం అందుబాటులోకి తెస్తామని చెప్పడంతో మరింత ఉత్సాహానిచ్చింది. అయితే కొత్త బ్రాండ్లు, పాత బ్రాండ్లు అయితే అందుబాటులోకి వచ్చాయి కానీ, ధరలు తగ్గాయా.. ఎంత తగ్గాయన్న విషయంలో మందుబాబులకు నిరాశే మిగిలింది. ఎక్సైజ్ సూపరెండెంట్ మాటల్లో పరిశీలిద్దాం..**

నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :

**ప్రశ్న : మద్యం ధరలు నిజంగా తగ్గాయా ?**
**ఈఎస్ :** తగ్గాయి. ఏడు మంచి బ్రాండ్లు క్వార్టర్ 99కే అందిస్తున్నాం. గతంలో ఈ పరిస్థితి లేదు.
**ప్రశ్న : ఇవి సరే మిగిలిన బ్రాండ్లు విషయంలో ధరలు తగ్గించారా ?**
**ఈఎస్:** గతంతో పోలిస్తే అన్నీ బ్రాండ్ల మీద తగ్గించడం జరిగింది.
**ప్రశ్న : నాణ్యమైన మద్యం సరఫరా నిజంగా జరుగుతుందా ?**
**ఈఎస్ :** 100 శాతం. ఎటువంటి అనుమానం లేదు. నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నాం. పాత బ్రాండ్లను అందుబాటులోకి తేవడంతో పాటు, సరికొత్త ఇంపోర్టెడ్ బ్రాండ్లను కూడా అందుబాటులోకి తేవడం జరిగింది. ఇప్పుడు ఉన్నదంతా కొత్త స్టాక్ మద్యం. నాణ్యమైన మద్యం.
**ప్రశ్న : మాల్స్ ఏర్పాటు చేస్తున్నారా ?**
**ఈఎస్ :** మాల్స్ ఏర్పాటు చేసి ఉన్నారు. అక్కడ పెద్ద -మిగతా 2లో

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం



- గత ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది
- గ్రామ పంచాయతీ నిధులను కూడా పక్కదారి పట్టించింది
- గ్రామాభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నాం
- సూపర్ సిక్స్ హామీల లక్ష్యంగా అడుగులు
- మార్చి, ఏప్రిల్ నెలల్లో తల్లికి వందనం, ఫీజు రీఎంబర్స్‌మెంట్, రైతులకు ఆర్థిక సాయం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :**

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఏఎస్ పేట మండలం జమ్మవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో రూ.4.60 లక్షలతో నిర్మించిన రెండు క్యాటిల్ షెడ్స్‌ను, 8 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి ఆనం ప్రారంభించారు. తొలి సారిగా -మిగతా 2లో

## హోరాహోరీగా సాగిన

# బండలాగుడు ఎద్దుల పోటీలు

- ముఖ్యఅతిథులుగా ఎంపీ వేమిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి
- మొదటి బహుమతి గెలుపొందిన హుజూర్ నగర్ ఎద్దులు



ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కోడూరుపాడు గ్రామంలో గ్రామంలో ఊళ్ళమ్మ తల్లి కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు కోడూరు కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు ఎద్దుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో కడప, గుంటూరు, కృష్ణ తెలంగాణ జిల్లాల నుంచి ఎద్దులు పోటీ పడ్డాయి. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు -మిగతా 2లో

## అసమానతలు లేని సమాజ స్థాపనే

# అంబేద్కర్ లక్ష్యం

- విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఆనందంగా ఉంది
- 15 వేల మంది యువతకు ఉపాధికి చర్యలు
- దామరమడుగు పాటూరు మధ్య గల కోవూరు కాలువపై బ్రిడ్జ్ నిర్మాణం గురించి సీఎం దృష్టికి తీసుకెళ్ళా..
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

సమాజంలో అట్టడుగు వర్గాలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌దేనని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి ఆయన బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో -మిగతా 2లో

# అసమానతలు లేని సమాజ స్థాపనే అంబేద్కర్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయాన్ని సందర్శించిన వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని భావితరాలకు తెలిపేలా ఆయన జ్ఞాపకార్థం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట చేసిన జగదీష్ మిత్రబృదాన్ని అభినందించారు. అంబేద్కర్ ఆశించిన కుల రహిత సమాజం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. నెల్లూరు ఎంపీగా స్థానిక యువతకు ఉపాధి కోసం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. కొడవలూరు మండలంలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో 2 లక్షల కోట్లతో సెమి కండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌తోపాటు మరో 2 వేల కోట్లతో లిథియం ఐకాన్ బ్యాటరీ, ఇథనాల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు రానున్నాయన్నారు. ఉలవపాడు మండలం రామాయపట్నం వద్ద 95 లక్షల కోట్ల






వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ రానుందని, ఈ భారీ పరిశ్రమల రాకతో జిల్లాలో దాదాపు 40 వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు.

అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ కుల నిర్మూలన, మహిళా సాధికారత కోసం పోరాడి సాధించిన అభ్యుదయవాది అని కొనియాడారు. రాజకీయాల్లో తనలాంటి మహిళలు రాణిస్తున్నారంటే, అది అంబేద్కర్ కృషి ఫలితంగానే సాధ్యమైందన్నారు. దళిత అభ్యున్నతి కోసం ఆయన పోరాటాల కారణంగానే నాడు రామనాథ్ కోవింద్, నేడు ద్రౌపది ముర్ములాంటి సామాన్యులు రాష్ట్రపతులు కాగలిగారన్నారు. తన గెలుపుకు కృషి చేసిన దామరమడుగు వాసులను అభినందిస్తూ.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామన్నారు. ఇటీవల 25 లక్షల వ్యయంతో దామరమడుగు పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీహరి, స్థానిక నాయకులు టీడీపీ సీనియర్ యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, టీడీపీ బుచ్చి మండల రూరల్, అర్బన్ అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా సాగిన బండలాగుడు ఎద్దుల పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

గిరిధర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఈ ఎద్దుల పోటీల నిర్వహించడం అభినందనీయమన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉళ్లమ్మ కుంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ముందు రోజు ఎద్దుల పందాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారని కోడూరు కమలాకర్‌రెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పోటీలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ పోటీలలో మొదటి బహుమతిని బొరెడ్డి కేశవరెడ్డి పెద్దకోటాల, సుంకి సురేందర్ రెడ్డి హుజుర్ నగర్ (సూర్యాపేట ) ఒంగోలు జాతి ఎద్దులు మొదటిస్థానం పొంది లక్ష రూపాయల బహుమతిని గెలుపొందింది. ఈ బహుమతిని కోడూరు రాజేష్ రెడ్డి సహకారంతో అందించారు. రెండవ బహుమతిని కుర్ర వెంకటేష్ యాదవ్ (మైదుకూరు) టౌన్‌కు చెందిన ఎద్దులు సాధించాయి. వీరికి 80 వేల నగదు బహుమతిని అందజేశారు. మూడవ బహుమతిని పిఆర్ పులగం తిషగ్నరెడ్డి జస్విత రెడ్డి, (కుంచనపల్లి, గుంటూరు) సాధించి 60 వేల బహుమతిని గెలుపొందారు. నాలుగవ బహుమతిని జిఎస్ఆర్ బుల్స్ గరికపాటి శ్రీధర్, పెద్దపులిపాక,



కృష్ణా జిల్లా సాధించి 40 వేల బహుమతిని గెలుపొందింది. ఐదవ బహుమతిని మర్తల చంద్ర ఓబుల్ రెడ్డి (చౌటపల్లె కడప) 20 వేలు సాధించాయి. ఆరవ బహుమతిని మార్థల చంద్ర ఓబుల్ రెడ్డి ఎద్దులు 10 వేలు సాధించాయి. 7వ బహుమతిని 6 వేల రూపాయలను వైపిఆర్ బుల్స్ ఏల్పల ప్రాసన్నరెడ్డి నాదర్గల్ రంగారెడ్డి జిల్లా సాధించింది. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతులమీదుగా ఈ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, తమ్మి శ్రీనివాసులు, చిరంజీవి, కార్పొరేటర్లు జానా నాగరాజు, రామ్మోహన్ యాదవ్, జావిద్, రామిరెడ్డి రమేష్ రెడ్డి, మచ్చ కాయల వేణు యాదవ్, ఓట్టూరు సురేంద్ర, తంబి శీను తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ తీస్తాం..

(మొదటి పేజీ తరువాయి)



బ్రాండ్ల మద్యం దొరుకుతుంది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్క మాల్ కోటి రూపాయలతో ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే దాదాపు 7 మాల్స్ కేటాయించడం జరిగింది. వాటిలో ఒకటి పెద్ద మాల్ నెల్లూరుకు కేటాయించారు.

**ప్రశ్న : దాని ప్రత్యేకత ఏమిటీ ? నెల్లూరులో ఎక్కడ పెడుతున్నారు ?**

**ఈఎస్ :** ఈ మాల్‌లో పెద్ద బ్రాండ్ల మద్యం హాఫ్, క్వార్టర్.. ఇంకా తక్కువ మోతాదులో దొరుకుతుంది. అన్ని రకాల మంచి బ్రాండ్లు అందుబాటులో ఉంటాయి. ఈ మాల్ అన్నమయ్య సర్కిల్ ప్రాంతంలో ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు సాగిస్తున్నాం.

**ప్రశ్న : అసలు మద్యం షాప్‌లకంటే బెల్ట్ షాపులు ఎక్కువగా ఉన్నాయని సమాచారం ఉంది.. దీనికి మీరేమంటారు ?**

**ఈఎస్ :** బెల్ట్ షాపులు అనధికారికంగా కొంతమేర నడుపుతున్నారు. మా సిబ్బంది దాడులు చేసి సీజ్ చేయడం జరుగుతూ ఉంటుంది. బెల్టు షాపులు నడిపితే తాట తీస్తాం. ఎవరినీ వదిలిపెట్టం. ఇప్పటి వరకు 402 బెల్టు షాపులు సీజ్ చేశాం. 400 మందిని అరెస్ట్ చేశాం. 912 మద్యం బాటిళ్లు, 62బీరు భాటిళ్లు 4 బైక్‌లు స్వాధీనం చేసుకొన్నాం. 44లీటర్లు సారా, 500 ఊటను ధ్వంసం చేసి 7 కేసులు నమోదు చేశాం. కావలి, బిట్రగుంట, దగదర్తి ప్రాంతాలలో ఈ దాడులు జరిగాయి. జిల్లావ్యాప్తంగా దృష్టి పెట్టాం. ఎట్టిపరిస్థితుల్లో బెల్ట్ నడిపితే కఠిన చర్యలు ఉంటాయి.

## గురుకుల పాఠశాల ఏర్పాటుకు భవనాలు పరిశీలన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభానికి ప్రతిపాధిత భవనాలను శనివారం రాత్రి రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పరిశీలించారు. స్థానిక పాలిటెక్నిక్ వద్ద భవనాలను ఆయన నిసితంగా పరిశీలించారు. అక్కడి సిబ్బందితో మంత్రి మాట్లాడారు. అనంతరం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిధి గృహాన్ని మంత్రి పరిశీలించి అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాష్కర రెడ్డి, దావా పెంచలరావు, పులిమి శైలజా రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ సర్దార్,ఇందూరు వెంకట రమణా రెడ్డి,కొండ్రెడ్డి రమణా రెడ్డి, షేక్ ఖాజావలి, చిట్టమూరు వెంకటేశ్వర్లు రెడ్డి, వల్లూరు వెంకట రమణా రెడ్డి, మద్దినేని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి హోదాలో జమ్మవరం గ్రామానికి విచ్చేసిన ఆనంకు ప్రతి గడపలోనూ గ్రామస్థులు, నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించి గ్రామాల్లో ఏ ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో అధికారం చేపట్టిన తమ ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 10 కోట్లతో సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు ఫిబ్రవరి నెలలో మరో 10 కోట్ల నాబార్డ్ నిధులను కూడా గ్రామాల్లో తారురోడ్డు నిర్మించేందుకు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నట్లు చెప్పారు. గ్రామాల్లో పశుసంపదను పెంచేందుకు ఉపాధి హామీ నిధులతో క్యాటిల్ షెడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జమ్మవరం గ్రామంలో రామాలయం అభివృద్ధికి 80 లక్షలు, కాకర్లపాడులో మాతమ్మ ఆలయ అభివృద్ధికి 15 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారుఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసి వెళ్లిపోయినప్పటికీ ఎక్కడా కూడా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా కొనసాగిస్తున్నట్లు తెలిపారు ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా ఉద్యోగులకు జీతాలు, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు పెంచి అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని కూడా అమలు చేస్తున్నట్లు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఆర్థిక సాయం పథకాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్‌లకు పెద్దఎత్తున నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు, స్థలాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యారమ, డ్వామా పిడి గంగాభవాని, పశుసంవర్ధక శాఖ జెడి రమేష్ నాయక్, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్ కుమార్, డిఈ ఏడుకొండలు, సర్పంచ్ దొరసానమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు నియోజకవర్గ టిడిపి నాయకులు తాళ్లూరు గిరినాయుడు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మాజీ సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు మండల నాయకులు పైడి శ్రీనివాసులు పులిమి సుధాకర్ రెడ్డి అల్లంపాటి మాధవరెడ్డి దేవరాల హాజరత్తయ్య సురేష్ షేక్ జిలాని షేక్ షబ్బీర్ డాక్టర్ షేక్ ఖాజా మియా తహసిల్దార్ శ్రీ రామకృష్ణ ఎంపీడీవో ప్రసన్నకుమారి పిఆర్ఏఈ షేక్ ఖాదర్ మస్తాన్ మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హ్యాపీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో బుడంకుంట గిరిజన కాలనీలో హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు, బిర్యాని స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా మాట్లాడుతూ.. కావాలి పట్టణానికి చెందిన ప్రస్తుతం గుంటూరులో సీఐగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్.విజయచంద్ర తల్లి సాలమ్మ నాలుగవ వర్ధంతి సందర్భంగా 150మందికి దుప్పట్లు బిర్యానితోపాటు స్వీట్లు అందించడం వారి దాతృత్వానికి నిదర్శనమని తెలిపారు. విజయ్‌చంద్ర మాట్లాడుతూ.. పిల్లలను బాగా చదివించి మంచి ప్రయోజకులుగా తయారు చేయాలని వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి పట్టుదలతో ఇష్టంతో కష్టపడి చదవాలని కోరారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ సభ్యులందరికీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ చంద్ర వారి కుటుంబ సభ్యులు గౌరవ సలహాదారులు చేవూరు ప్రభయ్య,



విజయ్ దేవరకొండ, కారుణ్య కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ శివన్నారాయణ, రత్నమ్మ, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### దిగ్విజయంగా కృష్ణపట్నం

## విద్యార్థుల ఎడ్యుకేషన్ టూర్




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు సాగించిన ఎడ్యుకేషన్ టూర్ కార్యక్రమం శనివారం నాటికి విజయవంతంగా ముగిసింది. దీంతో ఆ బృందం గ్రామానికి చేరుకుంది. అదానీ ఫౌండేషన్ సామాజిక సేవ కార్యక్రమాల్లో అంశంగా ఉత్తన్ ఆధ్వర్యంలో 48 మంది బృందం గండికోట, బెలం గుహలు, యాగంటి ప్రాంతాలను సందర్శించి కొన్ని విషయాలు తెలుసుకున్నారు. ఎడ్యుకేషన్ టూర్ లో గుర్తించిన పలు విషయాలు, ప్రాంతాల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళ విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. వైజ్ఞానిక, సాంస్కృతిక చరిత్రను తెలియజేశారు. విద్యార్థులు ఎడ్యుకేషన్ కు అదాని ఫౌండేషన్‌తో పాటు ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ సహాయ, సహకారాలు పూర్తిస్థాయిలో ఇచ్చినట్లు హెడ్మాస్టర్ విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతివ్యవసాయ శిక్షణా కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం టి.ముస్తాపురంలో ప్రకృతి సేద్యం అధికారులు, సిబ్బంది శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రపరిశీలన గావించారు. కెపాసిటిబిల్డింగ్ 5రోజుల శిక్షణాలో భాగంగా డిపిఎం మాలకొండయ్య ఆధ్వర్యంలో ప్రకృతిసేద్యం గురించి శిక్షణనిచ్చారు. మెంటార్ సుబ్బమ్మకు చెందిన ఏగ్రేడ్ వెండల్‌ఫల్టీవిజిట్ చేశారు. ఎన్ని రకాల పంటలు వేశారు. ఎంతవ్యయం అయింది, ఎంత దిగుబడి లబించింది తదితర వివరాలను రైతులనడిగి తెలుసుకున్నారు. ప్రకృతి సేద్యం వలన ఒకే ఖర్చుతో ఐదురెట్లు ఆదాయం లభించిందని రైతులు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ట్రైనర్స్, భీజామృతం, ఘనజీవామృతం, విత్తన గుళికలు తయారుచేసి రైతులకు చూపారు. ఈ కార్యక్రమంలో కె.కోటేశ్వరరావు, ఎన్ఎఫ్ఏ చంద్ర, హెచ్‌ఆర్ఎన్ఎఫ్ఏ శ్రీనివాసతేజ, మాస్టర్ ట్రైనర్ కె.సుబ్బయ్య, వెంకరెడ్డి, శరత్, సునీత, వెంకటలక్ష్మి, ఏపిసిఎన్ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహా చండీ యాగం కరపత్రాన్ని ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెంలో ఫిబ్రవరి 12న నిర్వహించిన మహా చండీయాగానికి విచ్చేయవలసిందిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ ఆస్థాన పీఠములు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని శనివారం ఆస్థాన పీఠం వ్యవస్థాపకులు పత్రి వీరబ్రహ్మయ్య ఆహ్వానించారు. అనంతరం మహా చండీ యాగం కు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజువారి చింతలపాలెంలో శ్రీ శ్రీ విజయ దుర్గ ఆస్థాన పీఠంలో నిర్వహించే కార్యక్రమంలో కావలి నియోజకవర్గం ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. మహా చండీయాగం విశిష్టతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు రాజువారి చింతలపాలెం సీనియర్ నాయకులు గుంటూరు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## టిక్కెట్ల అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయ వివరాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు జనవరి 10న వైకుంట ఏకాదశి సందర్భంగా దేవస్థానం నందు టిక్కెట్ల అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం వివరాలను ఈఓ వెల్లడించారు. 2025 వైకుంఠ ఏకాదశికి రూ.13,88,650/-లు వచ్చినవి అని, గత సంవత్సరం రూ.11,28,200/-లు వచ్చిందని, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రూ.2,60,450/-లు ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి ప్రకటించారు.

# ఆటలు, క్రీడలు బహుళప్రయోజనకరం

- దశాబ్దకాలంగా ఎస్‌పిఎల్ టోర్నమెంట్స్
- కోలాహలంగా పోటీలు ప్రారంభం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆటలు, క్రీడలు యువతకు, విద్యార్థులకు బహుళప్రయోజనకరమని రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం కరటంపాడు మజరా సాతానుపల్లిలో యూత్ ఆధ్వర్యంలో ఎస్‌పిఎల్‌గ్ గత దశాబ్దకాలంగా సంక్రింతి సందర్భంగా అత్యంత ఘనంగా క్రికెట్‌టోర్నమెంట్స్ నిర్వహిస్తుంటారు. ఈదపా కూడా పెద్దఎత్తున క్రికెట్ పోటీలను శనివారం రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, సోమశిల ఉత్తరకాలువ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ, సీనియర్ న్యాయవాది నందా ఓబులేశు తదితరులు ప్రారంబించారు. తొలుత క్రీడాకారులను అతిధులు పరిచయం చేసుకున్నారు. దాదాపు 30టీమ్‌ల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేలా నమోదు చేసుకున్నారు. ప్రారంభసభలో దావా పెంచలరావు మాట్లాడుతూ.. ఆటలు, క్రీడలు దేహదారుఢ్యాన్ని పొంపొందిస్తాయని, ఆరోగ్యం సమకూరుస్తాయని, క్రమశిక్షణ అలవరుస్తాయని, మానసికప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. సాతానుపల్లిలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా సాతానుపల్లియూత్ ఆధ్వర్యంలో ఎస్‌పిఎల్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తూ క్రీడాకా రులను ప్రోత్సహిస్తుండడం అత్యంత అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఈపో టీలను నిర్వహించేందుకు యధావిధిగా తనవంతుగా సంపూర్ణ సహకారమందిస్తానని దావా పేర్కొన్నారు. సోమశిల ఉత్తరకాలువ వైస్ చైర్మెన్ పూనుగుంట ధనుంజయ మాట్లాడుతూ.. ప్రతిఏటా సంక్రాంతి సంద ర్భంగా తాము క్రికెట్‌టోర్నమెంట్స్‌ను నిర్వహిస్తున్నామ న్నారు. యువతను ప్రోత్సహించాలని, క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించాలని, సంక్రాంతి సందర్భంగా యువత చెడు వ్యసనాల జోలికెళ్ళకుండేలా ఈపోటీలు నిర్వహి స్తున్నామన్నారు. ఈదపా 30 టీమ్‌లు పోటీల్లో పాల్గొంటున్నాయని, విన్నర్స్‌కు తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీ కన్నబాబు సమకూర్చనున్న 50వేల రూపాయల నగదు బహుమతిని అందజే స్థామని, రన్నర్స్‌కు తాను, దావా పెంచలరావు సమ కూర్చనున్న 25వేల రూపాయలను బహుమతిగా అందజేస్తామని ధనుంజయపేర్కొన్నారు. తమ గ్రామయూత్ ఈపోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, కోలాహలంగా నిర్వహిస్తున్నారని, గ్రామస్థులందరి సహకారంతో విజయవంతంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా నిరంతరాయంగా కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాది నందా ఓబులేశు మాట్లాడుతూ.. సాతానుపల్లిలో యూత్ గత పదేళ్ళుగా క్రికెట్‌టోర్నమెంట్స్ నిర్వహించడం అత్యంత అభినందనీయం, ఆదర్శమన్నారు. ఈవిధంగా సంక్రాంతి సందర్భంగా పోటీలు నిర్వహించడం అత్యంత ప్రయోజనకరం, క్రీడాకారులకు ప్రోత్సాహకరమని ఓబులేశు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా మాల్దీవులులో చీఫ్‌అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా రిటైర్ జ్యోతి గిరిబాబు, కరటంపాడు సర్పంచ్ పూనుగుంట రేవతి, మైలు దొరస్వామి, దావా రవి, పూనుగుంట జగదీష్, జ్యోతి పెంచలరావు, జ్యోతి విజయచంద్రలు పాల్గొనగా టోర్నమెంట్స్ నిర్వాహకులు, సాతానుపల్లి యూత్ పూనుగుంట సునీల్, దివానపు నరశింహరావు, నలతోటి కిరణ్, పేరం ప్రవీణ్, పాశం హరి, పూనుగుంట నరేష్, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో మృతుని కుటుంబంకు ఆర్థికసాయం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం జనవరి 1న జాతీయ రహదారి 565 దుత్తలూరు భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో వేగంగా వస్తున్న కార్ యాక్సిడెంట్ లో నర్రవాడ పంచాయతీ బీసీ కాలనీ ఎస్టి కులానికి చెందిన సవరం వెంగయ్య అనే వ్యక్తి మృతి చెందారు వివరాల మేరకు మృతుడు వేంగయ్య చేపల వేట చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు చూసి చలించి పోయిన దాత జిల్లా కిషన్ మోర్చ మాజీ ఉపాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు అతని మిత్రుడు అయినటువంటి లాయర్ మేకపాటి శ్రీనివాసులకు పరిస్థితిని తెలియజేసి కర్మ క్రియల కోసం అతని కుటుంబానికి 30వేల రూపాయలు దుత్తలూరు ఎస్ఐ ఆదిలక్ష్మి, మేకపాటి మాల్యాద్రి నాయుడు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఎస్ఐ పి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. గిరిజనుల పట్ల ఎంతో ఆప్యాయత చూపిస్తూ వారికి ఏ కష్టం వచ్చినా అండగా నేను ఉన్నానంటూ నిత్యం ఎవరో ఒకరికి ఏదో ఒక సహాయం చేస్తూ ఉండే మాల్యాద్రి నాయుడు దాతల సహకారంతో గిరిజనులకు బాసటగా నిలవడం మంచి పరిణామం అని ఎస్ఐ ఆదిలక్ష్మి మాల్యాద్రి నాయుడుకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెడ్డుపాడు గ్రామ సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం దుత్తలూరు మండలం తెలుగు యువత నాయకులు నూతంగి తులసీరామ్, గ్రామ ప్రజలు ఎస్టీ కాలని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గృహాలు మంజూరు చేస్తాం



### పలు అభివృద్ధి కార్యక్రమాల్లో.. ఎమ్మెల్యే

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని వ్యవసాయానికి సంబంధించిన 79 విద్యుత్ కనెక్షన్లకు వారు స్విచ్చు ఆన్ చేశారు. అలాగే 60 లక్షల రూపాయలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో చేపడుతున్న సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. సచివాలయంను ఆరోగ్య కేంద్రంను రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 30 సంవత్సరాల గౌరవ గ్రామస్తులు కళ ఈరోజు నెరవేరిందని తెలిపారు. ఉన్న పండించుకునే శక్తి ఉన్న డీజిల్ పెట్టి మోటార్ల ద్వారా నీటిని పొలాలకు పంపించే పరిస్థితి ఉండేదని వారు అన్నారు. రైతు బిడ్డగా నేడు విద్యుత్ కనెక్షన్ ప్రారంభించి మీకు అందించడం చాలా సంతోషంగా ఆనందంగా ఉందన్నారు. వెలుగుని నింపే విద్యుత్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రైతులకు మేమున్నాము అన్న భరోసా కల్పించాలని కోరారు. పిల్లి వాగు చెప్పలేరు ఆధునీకరణ కొరకు ప్రభుత్వానికి నివేదికలో పంపడం జరిగిందని, అన్ని అనుకూలిస్తే జూన్ చివరి నాటికి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల అన్ని అవసరాలు తీరుస్తామని తెలిపారు. రాజకీయంగా గౌరవాన్ని తెచ్చిన గ్రామం గౌరవం అని తెలిపారు. ఈ గ్రామంలో అనుబంధం ఉందని అందుకే దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. మీ ఇంటి బిడ్డ పోటీ చేసిన విధంగా నన్ను ఆదరించి గెలిపించినందుకు అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. సోమశిల జలాలు పుష్కలంగా గౌరవరానికి తీసుకువస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో శ్రీదేవి, రూరల్ సీఐ రాజేశ్వరరావు, పంచాయతీరాజ్ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సర్పంచ్, సచివాలయ సిబ్బంది, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రభుత్వ నిధులు ప్రజలకు

## సక్రమంగా చేరుతున్నాయా లేదా?

▶ హుమానరైట్స్ కమీషన్ సభ్యురాలు విజయబారతి



**కోవూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు మండలం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ మానవ హక్కుల కమీషన్ మెంబర్ విజయభారతి ఆకస్మిక తనికీలు చేపట్టడం జరిగింది. పలు అంశాలపై ఆమె అధికారులతో చర్చించడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రజలకు కొన్ని హక్కులు ప్రసాదించ్చిందని, వీటిలో ప్రభుత్వం ఇచ్చిన నిధులు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా, గ్రామాలలో విద్య, వైద్యం, విద్యుత్, పారిశుధ్యం, వీటిపై పంచాయతీల పనితీరు, పలు అంశాలపై సంబంధిత అధికారులను ముఖా ముఖిగా చర్చించి అడిగి తెలుసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోవూరు మండలం తహసిల్దార్ నిర్మలానంద బాబా, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, పీహెచ్సి వైదులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికి న్యాయమూర్తి దంపతులు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంను గౌరవ హైకోర్టు న్యాయమూర్తి ఏవీ శేష సాయి కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనార్థం వచ్చారని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం పూర్ణకుంభంతో మేళ తాళాలతో ఘనస్వాగతం పలికి శ్రీ సుందరేశ్వర స్వామి దేవస్థానం నందు పూజా కార్యక్రమాలు మరియు శ్రీ అమ్మవారికి ఖడ్గమాల పూజా కార్యక్రమాలు చేసి వేద ఆశీర్వచనం వస్త్రాలు సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, ప్రధాన అర్చకులు వేద పండితుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడిలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రాజెక్టు లోని వెంగళరావు నగర్ సెక్టర్ లోని అంబేద్కర్ నగర్ 1, 2. బ్రాహ్మనందాపురం అంగన్వాడి కేంద్రాలలో అందరూ కలిసి ముందస్తుగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుకన్య, అంగన్వాడి కార్యకర్తలు ఎస్‌డి. హమర్‌జాన్, శాలిని, స్వాతి, కృష్ణవేణి, అమ్మా భగవాన్ సేవా సమితి నుండి సేవక్స్, భారతి, సుప్రియ, రమణయ్య, కిషోర్, అనిత, స్వర్ణలత, శృతి, సుష్మా, తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకూ భోగి పండ్లు వేయడం జరిగింది. అలాగే భోగి మంటలు వేసి అమ్మభగవన్ సేవాసమితి నుండి పిల్లలకూ బాక్సలు, పెన్సిల్లు, అరెజర్లు, చాక్లెట్‌లు ఇవ్వడం జరిగింది. సుకన్య సంక్రాంతికి పండుగా ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.

## ఘనంగా బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం టిడిపి కార్యాలయంలో శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల టీడీపీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల నాయకులు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. మంచి మనసున్న వ్యక్తి తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న బీద రవిచంద్ర గారు ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లెల్లపల్లి సుధీర్, జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, పుట్టా సుబ్బారావు, లక్కాకుల మాధవరావు, కాంద్ర రఘురామ్ నాయడు, బోగిరి ప్రభాకర్, గోచిపాతల సంజయ్, సుభాని భాష, ఆవులు సురేష్, చిలక జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిలో వైభవంగా సంక్రాంతి సంబరాలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి గ్రామంలోని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ అయ్యలరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాల పట్ల విద్యార్థులలో అవగాహన పెంచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించబడింది. విద్యార్థులకు రంగుల పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధ్యాయులకు నిర్వహించిన ముగ్గులు పోటీలు చాలా బాగున్నాయని వీటివల్ల విద్యార్థులు చిన్నతనం నుండి కళాత్మక దృష్టితో పాటు సహనం, ఓర్పు.నేర్పు అలవాడతాయన్నారు సాంప్రదాయాలను చిన్నతనం నుంచే నేర్పకపోతే భవిష్యత్తులో గూగుల్లో చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థునులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న నాలుగు టన్నుల గోమాంసాన్ని సీజ్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక 12వ డివిజన్ చింతారెడ్డి పాలెం రాజుపాలెం దగ్గర ఎటువంటి అనుమతులు లేకుండా 5 లక్షల రూపాయలు విలువ చేసే షుమారు 3 నుంచి 4 టన్నుల గో మాంసాన్ని (బీఫ్) తరలించేందుకు సిద్ధంగా వున్న కంటైనర్ను శనివారం ఉదయం అందుకున్న ఫిర్యాదు మేరకు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్ పోలీసు వారి సహకారంతో సీజ్ చేశారు. అనంతరం డాక్టర్ చైతన్య, డాక్టర్ మదన్మోహన్ మాట్లాడుతూ పట్టుకున్న మాంసంకు సంబంధించిన యజమానిని విచారించగా ఎటువంటి అనుమతులు లేవని సంబంధిత ఓనర్ తెలియజేశారని కావున సీజ్ చేసిన మాంసంను దొంతాలి కంపోస్ట్ యార్డుకు తరలించి నిర్వీర్యం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ హెల్త్



ఆఫీసర్ డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్ శానిటరీ సూపర్వైజర్ నరసింహారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. దేశం రాష్ట్రం నలుమూలల జరిగిన ఘటనలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం మీడియా రంగంకు ఉందని ఆయన పేర్కొన్నారు. నేటి సూర్య దినపత్రిక వాస్తవాలను ప్రజలకు చూపుతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా నిలిచిందని పేర్కొన్నారు. సూర్య దినపత్రిక దినదినాభివృద్ధి చందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లేల్లపలి సుదీర్, ఎర్రం వెంకటేశ్వర్లు రెడ్డి, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, పుట్టా సుబ్బారావు, మాధవరావు, బోగిరి ప్రభాకర్, గోచిపోతల సంజయ్, సుభాని భాష, ఆవుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్కేల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలి



**ఉదయగిరి, మేజర్ న్యూస్ :** రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండలంలోని కృష్ణారెడ్డిపల్లి, బిజ్జంపల్లి, లింగంనేనిపల్లి తదితర గ్రామాల్లో కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రుణాలు మంజూరు చేయకపోవడంతో రైతులు వడ్డీలకు నగదు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్నారన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట తీరా చేతికందే సమయంలో ధర లేకపోవడం దారుణమన్నారు. గతేడాది 75 కేజీల ధాన్యం బస్తా రూ.2,500లు ఉండగా, ప్రస్తుతం రూ.1,400లు పలకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆర్ఎస్కేల దాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కొండా రామిరెడ్డి, చిన్నపురెడ్డి, నరసంహారెడ్డి, చెంచురెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది ప్రత్యేక బస్సు సర్వీసులు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దూరప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి సాధారణ సర్వీసులతోపాటు ఆదనంగా ఎనిమిది ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఉదయగిరి-హైదరాబాదు-4, ఉదయగిరి-బెంగుళూరు-3, చెన్నై-1 సర్వీసు చొప్పున నడుపుతున్నామన్నారు. ఈ బస్సుల్లో సాధారణ చార్జీలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంగళరావునగర్ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముత్యాలపాటి బాదరాసాహెబ్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం నిర్వాహకులు ముత్యాలపాటి హనీఫ్ ప్రారంభించారు. మండలస్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో విజేతలైన వారికి మొదటి బహుమతిగా రూ.30 వేలు, రెండవ బహుమతిగా రూ.20 వేలు నగదుతోపాటు మెమోంటోలు అం దజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ ఖాజామొహిదీన్, గ్రామ పెద్దలు ఖాదర్ బాషా, రియాజ్, మంజూర్, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఆసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో ఎవరైనా ఆసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీ స్టేషన్లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. సాంప్రదాయబద్ధమైన క్రీడలను నిర్వహించుకొని పండుగను ఆనందోత్సవాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. బండ లాగుడు పోటీలు నిర్వహిస్తే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే సహించేదిలేదన్నారు. గ్రామాల్లో ఆసాఘింక కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

# సందడి కానరాని సంక్రాంతి

- ధరలభారం..
- నాగరికతలో మార్పు
- ప్రాచీనసాంప్రదాయాలు కనుమరుగు



హరిదాసు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గంగిరెద్దులు లేవు.. రంగవల్లులు లేవు.. భోగిమంటలు స్వల్పం.. ప్రాచీన సాంప్రదాయాలు కనుమరుగు.. పక్షులకిలకిలారావాలు వినపడవు.. హరిదాసుల కీర్తనల సందడి లేదు.. పిండి వంటలు మొక్కుబడిగానే.. దుస్తులు రెడీమేడ్.. నాగరికతలో మార్పులు.. అధునాతన ఫ్యాషన్స్, రెడీమేడ్ దుస్తులు, ఆన్‌లైన్ బుకింగ్‌లు తదితరపరిణామాలతో వారం రోజుల ముందునుండే గతంలో ఉన్న సందడి కరువై సందడి కానరాని సంక్రాంతిగా ఈ పండుగ కన్పిస్తోంది. ప్రాచీన కళతప్పినరీతిలో కన్పిస్తోంది. హిందువులకు ఏడాదిలో ఎన్నో పండుగలున్నా ప్రధానంగా సంక్రాంతి పండుగకే అత్యంత ప్రాధాన్యనిస్తుండేవారు. పెద్దపండుగ అంటుండేవారు. 3రోజుల పాటు నిర్వహించే భోగి, సంక్రాంతి, కనుమ పండుగల నిర్వహణ అత్యంత సంబరంగా, కోలాహలంగా జరుపుకునేవారు. పల్లెసీమల్లో ఈపండుగ సందర్భంగా గొబ్బెమ్మలు, రంగవల్లులు, కోడిపందాలు తదితరాలు కూడా సందడి చేస్తుండేవి. చిన్నా, పెద్దా, ఆడా, మగా తేడా లేకుండా ఈపండుగలను జరుపుకునేవారు. జనవరి 13, 14, 15తేదీల్లో వచ్చే ఈ పండుగలు సోమవారం ప్రారంభంకానున్నాయి. గతంలో ఈపండుగలకు పది రోజుల ముందునుండే పల్లెల్లో పక్షులకిలకిలారావాలతోపాటు తెల్లవారుఝామునుండే హరిదాసులు కీర్తనల ఆలాపనలు, ప్రాత:కాలంలోనే మహిళలు ఇళ్ళ ముంగిట రంగవల్లులను రంగుల్లో తీర్చిదిద్దుతుండేవారు. గంగిరెద్దుల ఆటలు, గంగాగౌరీసంవాదాల ప్రదర్శనలు, పగటి వేషగాళ్ళ గేయాలాపనలు, కొత్త దుస్తుల కోసం దర్జీలవద్ద రద్దీగా ఉండడం తదితర పరిణామాలు నాడు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుండేవి. ఈ పండుగలకు ధనిక,పేదా అనే తేడా లేకుండా అందరూ నూతన దుస్తులు ధరించడం, అరిసెలు తదితర పిండి వంటలు తయారు చేసుకోవడం, జీవనోపాధికి, ఉద్యోగరీత్యా ఎక్కెడెక్కడున్న వారంతా ఖచ్చితంగా తమ





గంగిరెద్దులాట

స్వగ్రామాలకు చేరుకొని సందడేసందడిగా ఉంటుండేది. ప్రతిఏటా భోగి పండుగకు ముందురోజుకే పోటాపోటీగా ఇళ్ళముందు భోగిమంటలకోసం తాటిమట్టలను సిద్ధం చేసి ఉండేవారు. తెల్లవారుఝాముల భోగి మంటలను యువత పోటాపోటీగా వేస్తుండేవారు. మంటలు వేసిన అనంతరం అందరూ తలంటుస్నానాలు చేసి నూతన దుస్తులు ధరించి ఆనందోత్సాహాలతో ఉండేవారు. మహిళలు ఇళ్లముంగిట రంగవల్లులు తీర్చిదిద్దడంతోపాటు గుమ్మడిపూలు తెచ్చి గొబ్బెమ్మలు ఏర్పాటు చేసేవారు. మర్నాడు సంక్రాంతి పండుగను పెద్దల పండుగగా నిర్వహిస్తారు. నూతన దుస్తులు ధరించడంతోపాటు దివికేగిన పెద్దలను తలంచుకుంటూ వారికి దుస్తులు పెట్టుకోవడం, పేదసాదలకు దానధర్మాలు చేయడం జరుగుతుంది. చివరిరోజు కనుమపండుగను పశువులపండుగ అని కూడా అంటారు. ఆరోజు వ్యవసాయపుటెద్దులను పూజించడం, పొలాల్లో దిష్టిబమ్మలు ఏర్పాటు చేయడం, పొలాల్లో పొలిపెట్టడం తదితరాలుగా పండుగ జరుపుకుంటారు. అయితే ఆర్థికమాంద్యం ఏర్పడడం, క్రమీణా సరుకులు, దుస్తుల ధరలు భారీగా పెరగడం, ఆధునిక విధానాలతో ప్రాచీనసంప్రదాయాలను పట్టించుకొనకపోతుండడం, ఎక్కడా హరిదాసులు, రంగవల్లులు, గంగిరెద్దులు లేకపోవడం, గొబ్బెమ్మల ఏర్పాటే లేకపోవడం, కోడి పందాలపై ఆంక్షలుండడం తదితర పరిణామాల్లో ఈసంక్రాంతి కళతప్పినట్లుగా ఉంది. క్రమీణా ప్రాచీన సాంప్రదాయాలు కూడా కనుమరుగువుతున్నట్లుగా కన్పిస్తోంది. అయితే ఉన్నంతలో జనాలు పండుగలను రెడీమేడ్ దుస్తులు, మోతాదు తక్కువగా అరిసెలు, మొక్కుబడిగా రంగవల్లులు, భోగిమంటలతో పండుగను జరుపుకుంటుంటారు. భవిష్యత్తులో ఈ మాత్రమైనా జరుగుతుందా అని ఆవేదనగా ఉంటోంది.



ఇంటిముంగిట రంగవల్లులు, గొబ్బెమ్మలు

# జిల్లా ఖజానా శాఖలో నూతన కార్యవర్గం ఎన్నిక




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని జిల్లా ఖజానా కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్, అకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ ట్రెజరీ అధికారులు ఉద్యోగుల సమక్షంలో ఎలక్షన్ ఆఫీసర్‌గా కరుణ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గంను ఎన్నిక చేయడం జరిగింది. నూతనంగా ఏర్పడిన కార్యవర్గ జిల్లా ప్రెసిడెంట్‌గా యడవల్లి దయాకర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాషా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఊరిబిండి వెంకట రమణా రావు, షేక్ అబ్దుల్ అలీం, కోటపురి వివేక, జిల్లా సెక్రెటరీ బూడిద శ్రీనివాసులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విడవలూరు కిరణ్, జిల్లా జాయింట్ సెక్రటరీలు కె.కోసల రామ్, కంట సాయి వాత్సవ్, జిల్లా ట్రెజరర్ వాకాటి రాజేష్ బాబును ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కార్యవర్గం ఏర్పాటులో సహకరించిన ఉద్యోగ సంఘ నాయకులు అధికారులు ఉద్యోగులు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్, అకౌంట్స్ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, జిల్లా ఖజానాశాఖ పరిధిలోని ఉద్యోగుల సమస్యలపై స్పందిస్తూ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కె.రాజ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తూ పరిష్కార దిశగా కృషి చేయడం జరుగుతుందని జిల్లా ప్రెసిడెంట్ ఎడవల్లి దయాకర్ జిల్లా సెక్రెటరీ బూడిద శ్రీనివాసులు తెలియజేశారు. నూతనంగా ఎన్నిక కాబడిన ఏపీ ట్రెజరీ మరియు అకౌంట్స్ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులను కార్యవర్గ సభ్యులను పలు ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా అభినందించారు.

# కావలి కాలువ ఉపకాల్వలను పరిశీలన



**కావలి, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు సోమశిల మాజీ చైర్మన్ కండ్ల గుంట మధుబాబు నాయుడు శనివారం కావలి కాలువ, ఉపకాలవ, దామవరం మైనర్ కాలువను పరిశీలించారు. రైతులకు సకాలంలో కాలువల నుండి చివరి ఆయకట్టు వరకు నీరు అందుతుందా లేదా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కాలువలను పరిశీలించి అక్కడ నీటి నిల్వలను సంబంధిత అధికారులైన ఏఈలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సకాలంలో నీరు అందించాలని ఉన్న నీరు ఎన్ని ఎకరాలు సాగు భూమికి అందించగలరని తెలుసుకొని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా మీరు అందించాలని, రైతే దేశానికి వెన్నుముకని రైతు లేని రాష్ట్రం అధోగతి అవుతుంది కాబట్టి రైతులు సుభిక్షంగా ఉంటే దేశం, రాష్ట్రం నియోజకవర్గం క్షేమంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు వెంకటేష్, ప్రవీణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా వడ్డేఓబన్న జయంతి వేడుకలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమర యోదుడు వడ్డే ఓబన్న 218వజయంతి వేడుకలను ఆత్మకూరులో శనివారం వడ్డెరసంక్షేమ సంఘం, వడ్డెర ఉద్యోగులసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు చల్లామాధవ తదితరులు ప్రసంగించారు. వడ్డే ఓబన్న భారత స్వాతంత్ర్య సమరంలో పోరాడిన యోధుడని, 1846లో తిరుగుబాటుకు ముందు స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన తొలివ్యక్తి అని పేర్కొన్నారు. ఓబన్న జయంతిని అధికారికంగా జరిపేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించడం, ఆమేరకు రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు నిర్వహించడం అత్యంత సంతోషదాయకమని వారు పేర్కొంటూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర ఉద్యోగుల సంఘ నాయకులు చల్లా మాధవ, చల్లా సుధాకర్, మల్లిసుధాకర్, వల్లెపు వెంకటేశ్వర్లు, కోటకొండ విజయకుమార్, వడ్డెర సంక్షేమ సంఘ నాయకులు చల్లా మాల్యాద్రి, ఇర్ల మాల్యాద్రి, ఇర్ల మౌళి, వల్లెపు దొరబాబు, మల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# నాపైన ఆరోపణలు చెయ్యడం సరికాదు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** జోగుపల్లి గ్రామంలో భూములకు సంబంధించి కొంతమంది దళారులు పేదల భూముల రికార్డులు తారుమారు చేసి కాజేశారనే విషయంలో ధర్నాలు నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో ఆ భూములకు సంబంధించిన యజమానులు శనివారం సైదాపురంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల కృష్ణం నాయుడు మాట్లాడుతూ.. దాదాపు 50 ఏళ్లుగా జోగుపల్లి గ్రామంలో ఉన్న భూములు తాము కొనుగోలు చేసి పొందామన్నారు. ఈ భూములను పేదలకు పంచాలంటూ ఉద్యమాలు చేయడం సరైనది కాదని తెలిపారు.

# వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ముసునూరు వారి పాలెం జడ్పీ హైస్కూల్ కేంద్రంగా కొత్తపాలెం యూత్ ఆధ్వర్యంలో శనివారం వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ఏర్పాటు కావడం జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ బాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించారు. కేపీ యూత్ అధ్యక్షుడు గిరీష్ సంరక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీల గురించి జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో మొదట సంక్రాంతి సందర్భంగా కేదారంగంలో యువతను ప్రోత్సహించే విధంగా ఈ పోటీలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కొత్తపాలెం యూత్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో మండలంలో ఉన్నటువంటి ప్రతి వాలీబాల్ క్రీడాకారుడు టీం బృందం పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, పొదలకూరు మండల నాయకులు నారదాసు రవి, సందూరి శ్రీహరి, కావలి మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# తొలి స్వాతంత్రోద్యమ వీరుడు జయంతి వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశ ప్రథమ స్వాతంత్ర సంగ్రామం కి శ 1857 కంటే ముందుగానే రాయలసీమ రేనాడు ప్రాంతంలో 1845–46 కాలంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాయకత్వంలో 9వేల మంది విప్లవ వీరుల సైన్యాధికారిగా వడ్డే ఓబన్న బ్రిటిష్ వారిని అనేక యుద్ధాలలో ఓడించారు అని తెలిపారు. భారతదేశ తొలితరం స్వాతంత్ర్య ఉద్యమ వీరుడైన వడ్డే ఓబన్న 217 జయంతి ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనలతో 11వ తేదీ జనవరి 2025 శనివారం కలెక్టరేట్లోని జిల్లా సహకార శాఖ అధికారి నెల్లూరు వారి కార్యాలయంలో, డీసీఓ కార్యాలయం గుండ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సంయుక్తంగా ఘనంగా నిర్వహించబడినది అని జిల్లా సహకార శాఖ అధికారి తెలిపారు. డిసిఓ కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతిలో కార్యాలయ సిబ్బంది పాల్గొని విప్లవ వీరునికి ఘనంగా నివాళులర్పించారు.

# 20న జిల్లాస్థాయి పారా క్రీడల ఎంపికలు




**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పారా క్రీడల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఉదయం 9 గంటలకు నెల్లూరులో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి దివ్యాంగుల పారా క్రీడలు పోటీలు జరుగుతాయని దివ్యాంగుల పారా క్రీడల అధ్యక్షులు టిసి మాల్యాద్రి తెలిపారు. శనివారం స్థానిక జర్నలిస్ట్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జనవరి 30వ తేదీన గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు లకు ఎంపిక చేస్తామని అక్కడ అర్హత సాధించిన క్రీడాకారులకు జాతీయ క్రీడల్లో అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన నూతన క్రీడల పాలసీ దివ్యాంగులకు గొప్ప అవకాశాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. నూతన క్రీడా పాలసీని తీసుకొచ్చి దివ్యాంగ క్రీడాకారులకు ఈ అవకాశం కల్పించిన ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రాబోయే మూడేళ్లలో మున్సిపాలిటీల రూపురేఖలు మారుస్తా

**రాబోయే మూడేళ్లలో మున్సిపాలిటీల రూపురేఖలు మారుస్తా**
**తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, రోడ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత**
**పూర్తి వివరాలతో ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేస్తున్నా**
**రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ**
**నెల్లూరు నగరంలో పలు డివిజన్లలో ఆకస్మిక తనిఖీలు చేసిన మంత్రి**




**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల రూపురేఖలు మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం వేకువజామున నెల్లూరు నగరంలో 47, 48, 50, 51, 52 డివిజన్లలోని తోటబడి, పాత మున్సిపల్ ఆఫీస్ .కుక్కలగుంట.జలకన్య బొమ్మ, సంతపేట మార్కెట్ ప్రాంతాల్లో మంత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించి కార్మికుల అటెండెన్స్ తీసుకున్నారు. స్థానిక ప్రజల సమస్యల అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ చాలా ప్రధానమని, పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వర్షాకాలానికి ముందే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మున్సిపాలిటీల్లో డీసిల్టింగ్ పనులు చేపట్టామని, దీని కోసం మున్సిపాలిటీలకు 50 కోట్లు నిధులు కేటాయించినట్లు చెప్పారు. గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడినట్లు చెప్పారు. ఇష్టానుసారంగా నిధులు దారి మళ్లించడం వల్ల కేంద్రం నుండి రాష్ట్రానికి, మున్సిపాలిటీలకు రావాల్సిన 5300 కోట్లు నిధులు ఆగిపోయాయని చెప్పారు. రాబోయే మూడేళ్లలో మున్సిపాలిటీల్లో 100 శాతం సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల కల్పన అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, వీటి కోసం డిపిఆర్లు తయారు చేస్తున్నట్లు చెప్పారు. డిపిఆర్‌లు కేంద్రానికి నివేదించి నిధులు తీసుకొస్తామన్నారు. సంతపేట మార్కెట్లో పాత బట్టల వ్యాపారం చేసుకునే వారికి షాప్‌లు గతంలో కేటాయించామని, వాటిలో 72 షాపులకు గాను 50 షాపులు ఖాళీగా వున్నాయని, షాపులు కేటాయించినవారు వ్యాపారాలు చేసుకోవాలని, లేకపోతే వారికి ఇచ్చిన షాపులను రద్దు చేసి అర్హులైన పేదవారికి ఇస్తామన్నారు. ఉయ్యాల కాలువ లో వర్షాకాలంలో సిల్ట్ తొలగించామని, అయితే పూడిపోయిందని స్థానికులు చెప్పారని, మళ్లీ సిల్ట్ తొలగిస్తామన్నారు. ముఖ్యంగా ఉదయాన్నే కూలి పనులకు వెళ్లే నిరుపేదల కోసం 2014లో అన్న క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర గుజరాత్ వంటి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పరిశీలించి అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసామన్నారు. కొన్నిచోట్ల సకాలంలో ఆహార పదార్థాలు రావడం లేదని స్థానికులు చెబుతున్నారని, దీనిపై ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ హరి నారాయణతో ఫోన్లో మాట్లాడి సకాలంలో ఆహార పదార్థాలు చేరుకునేలా చూడాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రూరల్ ప్రాంతాల్లో 67 అన్నా క్యాంటీన్లను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపాలిటీల్లోని టౌన్ ప్లానింగ్ విభాగంలో అన్ని సేవలను సరళీకృతం చేస్తూ జీవో కూడా ఇచ్చినట్లు చెప్పారు. 20 రాష్ట్రాల్లో మున్సిపల్ అధికారులతో చర్చించామని, బిల్డర్స్ అసోసియేషన్ వారితో కూడా సంప్రదించి జీవోను ఇచ్చినట్లు చెప్పారు. దీంతో ఇళ్లు నిర్మించుకునే ప్రతిఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మంచి జరిగే ప్రతి పనిని కూడా చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. మంత్రి వెంట మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వున్నారు.

# గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కండి

**- మండలంలో స్మశాన అభివృద్ధి పనుల ప్రారంభం**
**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు**



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 7లక్షలు వెచ్చించి అభివృద్ధి చేసిన ఇందుకూరు పేట మండలం కొత్తూరు స్మశాన వాటికను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు ప్రారంభోత్సవం చేశారు. విపిఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలతో స్ఫూర్తి పొందిన గునపాటి రమేష్ రెడ్డి ఇందుకూరు పేట, పోతురాజు దిబ్బ గ్రామ స్మశాన వాటికలు అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చారు. బిజిఆర్ మైనింగ్ ఇంఫ్రాకు చెందిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ ఫండ్ 75లక్షల రూపాయలు వెచ్చించి ఇందుకూరుపేట, పోతురాజుదిబ్బ స్మశాన వాటికలను అభివృద్ధి చేశారు. కర్మ కాండలు నిర్వహించు కునేందుకు, అస్థికలు నిల్వ చేసుకునేందుకు షెల్టర్స్, సీసీ రోడ్లు, ప్లాంటేషన్స్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి వేమిరెడ్డి దంపతుల చేతుల మీదుగా శనివారం ప్రారంభోత్సవం చేయించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక స్థితి మంతులైన వారు సొంత ఊరి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. సొంత గ్రామ అభివృద్ధికి ముందుకొచ్చిన గునపాటి రమేష్ రెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పనికి ప్రభుత్వంపై ఆధార పడకుండా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్థులు కావాలని గ్రామస్థులను కోరారు. ఎన్నికలలో యిచ్చిన హామీని అమలు చేసే క్రమంలో ప్రతి గ్రామంలో శ్మశాన వాటికలు ఏర్పాటు చేయడంతో పాటు శ్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీరేంద్రనాయుడు, మండల టిడిపి నాయకులు, చెంచుకిషోర్ యాదవ్, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, మునగాల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేట మండల

# వైసీపీ కన్వీనర్‌గా పందిళ్ళపల్లి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల కన్వీనర్ గా పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి (వీజీఆర్) కంటిన్యూగా మూడవసారి నియమితుల య్యారు. వైసిపి పార్టీ పెట్టినప్పటి నుండి మూడవ దఫా కూడా మండల కన్వీనర్‌గా పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి నియమితులయ్యారు. గతంలో సుబ్బారెడ్డి ఆత్మకూరు రికో చైర్మన్‌గా జడ్పిటిసి ఎంపీపీగా వ్యవహరించారు. అలాగే ఆయన సతీమణి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ప్రస్తుతం జడ్పిటిసి సభ్యురాలుగా ఉన్నారు. తనకు మూడో దఫా కూడా మండల కన్వీనర్‌గా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డికి ఆత్మకూర్ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రంరెడ్డి ఆశీస్సులతో తనకు వైసిపి మండలకన్వీనర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పందిళ్ళ పల్లి సుబ్బారెడ్డి తెలిపారు.

## దివ్యాంగులకు అండగా విపిఆర్ ఫౌండేషన్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మానవ సేవే మాధవ అన్నది వారి నైజం. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం వారి స్వభావం. మొన్నకు మొన్న ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో 150 మంది దివ్యాంగులకు తమ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బ్యాటరీతో నడిచే ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ ఉచితంగా అందచేసి తమ గొప్ప మనసును నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు, తనయులు అర్జున్ రెడ్డి లు చాటుకున్నారు. శనివారం ఇందుకూరుపేట, విడవలూరు మండలాలకు చెందిన 7 గురు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేశారు. నెల్లూరులోని మాగుంట లేఅవుట్ లోని వేమిరెడ్డి నివాసంలో జరిగిన ట్రై సైకిల్స్ పంపిణి కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ డైరీ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం పోలీస్ డైరీని ఎస్పీ జి.కృష్ణకాంత్ శనివారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ డైరీ సమగ్ర సమాచారంతో ఎంతో సవివరంగా ఉందని, పోలీస్ సిబ్బందికి ఎంతో ఉపయోగంగా కనిపిస్తోందని తెలిపారు. ఇంతకు సమాచారంతో డైరీని ముందుకు తీసుకు వచ్చిన పోలీసు అధికారుల సంఘాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సంఘం అధ్యక్షుడు మద్దిపాటి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. డైరీ తయారు చేసేందుకు సహాయ సహకారాలు అందించిన జిల్లా ఎస్పీతోపాటు ఇతర అధికారులకు, సంఘంలోని సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాసరావు, నగర, రూరల్ డిఎస్పీలు శ్రీనివాసులు రెడ్డి, ఘట్టమనేని శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి చెంచు రామారావు, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు తురక శ్రీనివాసులు, పెంచల ప్రసాద్, రఫీ, నవీన్, నవీద్, సుధాకర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి దుర్గం అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సీఐ ఎన్.వెంకటరావు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డిలు శనివారం తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు జూదరులు. రూ.4వేల నగదును స్వాధీనం చేసుకోగా మరో నలుగురు జూదరులు పరారైనట్లు తెలిపారు. వారిని కూడా అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చునున్నట్లు వారు తెలిపారు.

## వైసీపీ పట్టణ అధ్యక్షుడుగా నాగులపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ వైసీపీ అధ్యక్షుడుగా నాగులపాటి ప్రతాప్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన గతంలో ఆత్మకూరు సిండికేట్ రైతు సేవా సహకార సంఘ అధ్యక్షుడుగా వ్యవహారించారు. అయన సతీమణి విజయలక్ష్మి మున్సిపల్ కౌన్సెలర్‌గా వ్యవహారించారు. ప్రతాప్ రెడ్డి పట్టణ వైసీపీ అధ్యక్షుడుగా నియమితులు కావడంతో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి ఆయనను అభినందించారు.

# కోవూరు గడ్డ తెలుగుదేశం అడ్డా

- లక్ష సభ్యత్వాలు చేసిన సందర్భంగా వీపీఆర్ ఇంట టీడీపీ నాయకుల సంబరాలు
- లక్ష సభ్యత్వాలు కోవూరు టీడీపీ చరిత్రలో సరికొత్త రికార్డు
- నాయకులు, కార్యకర్తల కృషి ఫలితమే లక్ష సభ్యత్వాలు
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వం యువ నాయకుడు మంత్రి లోకేష్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధి పథంలో దూసుకుపోతుందని వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. కోవూరు నియోజక వర్గంలో లక్ష సభ్యత్వాలు సాధించిన సందర్భంగా నెల్లూరులోని మాగుంట లేఅవుట్ లోని వేమిరెడ్డి నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐకమత్యమే మహా బలంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయడం వల్లే లక్ష సభ్యత్వాల లక్ష్యాన్ని చేరుకో గలిగామన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడుతున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. 2024 అక్టోబర్ 26 నుంచి ఇప్పటి దాకా సొంత పనులు కూడా వదిలి పార్టీ కోసం మీరు పడ్డ కార్యకర్తల కష్టార్జితమే నియోజకవర్గంలో లక్ష మందిని పార్టీ సభ్యులుగా చేర్చుకోగలిగామన్నారు. చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇల్లిల్లు తిరిగి ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే కార్యకర్తలకు జరిగే ప్రయోజనాలు చెప్పికష్ట పడ్డ నాయకులు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఐకమత్యంతో పని చేసి కోవూరు గడ్డ తెలుగుదేశం నేటి కార్యకర్తల్లే రేపటి నాయకులన్న వాస్తవాన్ని గుర్తించి ప్రజలతో మమేకమై పని చేయాలని కోరారు. ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త యిదే స్ఫూర్తితో ఐకమత్యంగా పనిచేసి చంద్రబాబు నాయకత్వం లో లోకేష్ బాబు సారధ్యంలో 2029 లో కూడా అధికారం మనదే ఎలుగెత్తిచాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చి, కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు కోడవలూరు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల కేటాయింపులలో తప్పులు సరిదిద్దండి

- అర్హులను గుర్తించి ఇళ్ళు మంజూరు చేయండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గతంలో అర్హులైన పేద లకు ప్రభుత్వం యిచ్చిన ఇళ్ళు, ఇళ్ల స్థలాలలో అవకతవకలు సరిదిద్దాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. తహసీల్దార్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో బుచ్చి, కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు కొడవలూరు మండలాలలో గత ప్రభుత్వం వేసిన లేఅవుట్ల ఖాళీ ప్లాట్లు గుర్తించాలని ఎమ్మెల్యే ప్రశాంతి అధి కారులను ఆదేశించారు. ఎవరికి కేటాయించని ఖాళీ ప్లాట్లు వుంటే అర్హులను గుర్తించే వారికి మంజూరు చేయాలని కోరారు. గతంలో అనర్హు లకు ప్లాట్లు లేదా ఇళ్ళు కేటాయించివుంటే వాటిని అర్హులైన పేదలకు అందచేయాలన్నారు. సమా వేశంలో బుచ్చి, కోవూరు, ఇందుకూరుపేట, విడ వలూరు కొడవలూరు తహసీల్దార్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఐలాండ్ పనులు మంత్రి పరిశీలన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని అనం ఏసీ సుబ్బారెడ్డి ఐలాండ్ పనులను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు వ్యాపారవేత్త షేక్ ఇంతియాజ్ చేసిన సేవల నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలన్నారు. నెల్లూరు అభివృద్ధికి ముందుకొచ్చి ఆసక్తి చూపిన ఏకైక వ్యక్తి షేక్ ఇంతియాజ్ అని ప్రశంసించారు. త్వరలో ప్రధాన ప్రాంతాల్లో ఉన్న విగ్రహాలను ఘనంగా ప్రారంభించనున్నాము. ఈ విగ్రహాలు మదీనా వాచ్ కంపెనీ ద్వారా అభివృద్ధి చేయబడినవే కాకుండా, జీవితకాలం పాటు నిర్వహణ కూడా మదీనా వాచ్ ఛైర్మన్ షేక్ ఇంతియాజ్ బాధ్యతలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం నెల్లూరు నగర అభివృద్ధికి మరొక గొప్ప అడుగుగా నిలుస్తుందన్నారు. ప్రధాన ప్రాంతాల్లోని ఐలాండ్లను ఘనంగా పునఃప్రారంభ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. నెల్లూరు నగరంలోని ముఖ్యమైన ఏసీ సుబ్బారెడ్డి, గాంధీ బొమ్మ, అంబేద్కర్ విగ్రహం, ఇందిరాగాంధీ విగ్రహం, నెహ్రూ విగ్రహం ఐలాండ్‌ల బ్యూటిఫికేషన్ బాధ్యత మదీనా వాచ్ కంపెనీ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నెల్లూరులో అభివృద్ధికి మరింత మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మదీనా వాచ్ కంపెనీ అధినేత డాక్టర్ షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

### కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

# కామాక్షితాయి దర్శనానికి న్యాయమూర్తి దంపతులు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం జొన్నవాడ క్షేత్రంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి ఆకుల వెంకట శేష సాయి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆలయ మర్యాదలతో న్యాయమూర్తి దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయ ప్రదక్షిణం చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని ఆలయ అర్చకులు వారిని గోత్రనామాలతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి సహస్రనామార్చన పూజ, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ శ్రీ లక్ష్మీ గణపతి స్వామికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తరశతనామార్చన పూజలు నిర్వహించారని ఈవో తెలిపారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి అతిధు లను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారని ఆలయ అర్చ కులు వేదాశీర్వచనం అందజేశారని దేవస్థాన అధికారులు తెలిపారు.

# మంత్రి ఆనంకి ఘన స్వాగతం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం జమ్మవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు- తొలిసారిగా మంత్రి హోదాలో జమ్మవరం గ్రామానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలాగే ప్రతి గడపలోనూ గ్రామ స్థులు, నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనంకు శాలువాలు కప్పి బొకేలు అందజేశారు. గజమాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

